# పశ్చాత్తాపం

డా॥ పువ్విగిళ్ళ నర్సింగరావు



"ఓసేవ్...కాంతం...ఎక్కడ చచ్చావే...?"

వంటగదిలో వున్న కాంతమ్మ కోసం పడక గదిలోంచి కేకలేశాడు గోపాలం.

"ఏమిటండి ఆ అరుపులు ఏవో కొంపలంటుకున్నట్లు. ఇంతకీ ఏమిటి సంగతి?" వంట గదిలోంచి అడిగింది కాంతమ్మ.

"నా చొక్కా జేబులో ఐదు రూపాయలు ఉండాల్సింది. కనబడడం లేదు. నీవు గాని తీశావా?" అడిగాడు గోపాలం.

"నేనా? మీ చొక్కానే ముట్టుకోలేదు. సరిగ్గా వెతకండి" అంది కాంతమ్మ వంటగదిలోంచి.

ఒకటికి రెండు సార్లు మళ్ళీ మళ్ళీ వెతికాడు గోపాలం. ఫలితం శూన్యం.

పదిసార్లు వెతికినా లేవని చెబుతుంటే వినిపించడం లేదా? ఇంతకీ మన బడుద్ధాయి ఎక్కడ?" అంటూ పక్క గదిలోకి వెళ్ళాడు గోపాలం.

బారెడు పొద్దెక్కినా ఆదమరచి హాయిగా నిద్రపోతున్నాడు రవి. రాత్రి చాలాసేపు చదువుకున్నట్లు గుండెల మీదున్న పుస్తకం చెబుతోంది.

రవి చదువులో, ఆటల్లో, పాటల్లో అన్నింట్లోనూ చురుకైన విద్యార్థి. స్కూళ్ళో ఎటువంటి పోటీలు నిర్వహించినా ఫస్ట్ ప్రైజ్ రవికే. అందుకే రవిని స్కూళ్ళో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా గర్వంగా చూస్తారు.

నిద్రపోతున్నాడని వదిలేసి వెళ్ళిపోయాడు గోపాలం. తరువాత అడగవచ్చులే అనుకున్నాడు మనసులో

* * *

"కొట్టొద్దు నాన్నా...కొట్టొద్దు నాన్నా...ఈ ఒక్కసారి నన్ను క్షమించండి నాన్నా..." అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ, ఏడుపు మధ్యలో రవి పలుకుతున్న మాటలు విని పడక గదిలోకి పరుగందుకుంది కాంతమ్మ.

కొడుకును ఇష్టమొచ్చినట్లు తన్నుతున్న గోపాలాన్ని పక్కకు తోసి కొడుకును గట్టిగా గుండెలకు హత్తుకుంది.

"చూడవే...చూడు...నీ కొడుకు చేసిన ఘనకార్యం. వేలెడంత లేదు. కథలు రాస్తాడా కథలు. ఐదు రూపాయలు కొట్టేసి పేపర్లకు, స్టాంపులకు ఖర్చు చేశాడట. ఎంత ధైర్యమో వీడికి. నా చొక్కా జేబులో చెయ్యి పెట్టడానికి" అంటూ ఎగిరెగిరి పడుతున్నాడు గోపాలం.

"ఆపండి మీ రాద్ధాంతం" అరిచింది కాంతమ్మ.

"వాడేదో తప్పు పని చేసినట్లు అరుస్తారేంటి? అందరిలాగా వాడు చిరుతిళ్ళకు ఖర్చు పెట్టాడా? పక్కింటి పిల్లల్లా అది కావాలి ఇది కావాలి అని ఏనాడైనా మనల్ని విసిగించాడా? ప్రతి ఆదివారం అందరి పిల్లల్లా సినిమాకెళ్దామని ఏనాడైనా గోల చేశాడా?" ప్రశ్నల వర్షం కురిపించింది కాంతమ్మ.

కాంతమ్మ ప్రశ్నల్లో నిజం ఉందని గ్రహించిన గోపాలం కాస్త తగ్గిన తనలోని ఆవేశాన్ని ప్రదర్శిస్తూ... "నీవేంటే వాణ్ణి వెనకేసుకొస్తున్నావు? వాణ్ణి ఇలాగే వదిలేస్తే కథలు, కాకరకాయలంటూ పిచ్చి గీతలు గీస్తూ వీధిన పడి ముష్టెత్తుకుంటాడు వెధవ. మరోసారి మళ్ళీ ఇలాంటి పనులు చేశాడని తెల్సిందో మక్కెలిరగదీస్తాను జాగ్రత్త" అంటూ

రుసరుసలాడుతూ వెళ్ళిపోయాడు గోపాలం.

ఇంకా భయం నీడల నుంచి బయట పడని రవి కాంతమ్మను గట్టిగా కౌగిలించుకుని మూలుగుతున్నాడు మెల్లగా.

అమాయకమైన వాడి మొహాన్ని చూసి కాంతమ్మ గుండె కరిగిపోయింది. తల నిమురుతూ గట్టిగా గుండెలకు హత్తుకుంది.

* * *

రవి తండ్రి గోపాలం ఓ కిరాణా కొట్టులో గుమాస్తాగా పని చేస్తున్నాడు. ఆ వచ్చే కాస్తంత జీతంతోనే రవిని చదివిస్తూ సంసారం నెట్టుకొస్తున్నాడు గుట్టుగా.

ఓ రోజు ఉదయాన్నే (ఈ సంఘటన జరిగిన నెల రోజుల తర్వాత) వెళ్ళి కొట్టు శుభ్రం చేస్తున్నాడు. కొట్టు యజమాని విశ్వనాథం నోట్లో బ్రష్ వెసుకొని వచ్చాడు.

విశ్వనాథం కొట్టు, ఇల్లు పక్కపక్కనే వున్నాయి. ప్రతి రోజు ఉదయాన్నే వెళ్ళి కొట్టు శుభ్రం చేయడం గోపాలం పనిలో ఓ భాగం.

"ఒరేయ్ గోపాలం! మీ వాడు ఏమో అనుకున్నాను. మేధావే" అన్నాడు మెచ్చుకోలుగా.

"ఈ రోజు పొద్దున్నే లేసి మీ వాడి మొహమే చూశానురోయ్".

విశ్వనాథం మాటలు అర్థం కాక బిక్క మొహమేశాడు గోపాలం.

"మీవాడేదో కథ రాశాడట. పేపర్లో వచ్చింది రా!" అంటూ చేతిలోని పేపరు గోపాలాని కందించాడు విశ్వనాథం.

"ఫోటో కూడా వేశారు. అంతే కాదురా వెయ్యి రూపాయలు బహుమతిగా కూడా ప్రకటించారు" అంటూ హుషారుగా చెప్పుకుపోతున్నాడు విశ్వనాథం.

గోపాలానికి మాత్రం వీపుపై కొరడా ఝుళిపించి నట్లయింది. ఆనందంతో కన్నీళ్ళొచ్చాయి. అవి ఆనందం పట్టలేక వచ్చిన ఆనంద భాష్పాలు అనుకుంటే పప్పులో కాలేసినట్లే. అవి నిజంగా కన్నీళ్ళు. తను చేసిన తప్పుడు పనికి పశ్చాత్తాపంతో వస్తున్న కన్నీళ్ళు.

గోపాలం పరిస్థితి విచిత్రంగా తయారయింది. కొడుకు రాసిన కథకు బహుమతి వచ్చినందుకు సంతోషించాలో, తను చేసిన తప్పుకు దుఃఖించాలో అర్థం కావడం లేదు.

కొడుకు మొహం చూడ్డానికి గోపాలం మనస్సు అంగీకరించ లేదు. 'ఇంక ఏ మొహంతో నీ కొడుకు మొహం చూస్తావు?' అని అతని మనస్సు హెచ్చరిస్తోంది.

మనసులోనే హృదయపూర్వకంగా అభినందించాడు గోపాలం.

( పిన్న వయస్సులోనే పిల్లల అభిరుచులను అణగద్రొక్కుతున్న తల్లిదండ్రులు కళ్ళు తెరవాలని ఆశిస్తూ....)

ॐ Jai Jai Sankara Hara Hara Sankara

**LUCKY GANESSHA / అదృష్ట వినాయకుడు**

**గురు మార్పు కుటుంబంలో అత్యంత సంతోషం.**



4గురు మార్పు వలన కలిగే ప్రయోజనం మీరు పూర్తిగా పొందాలంటే అదృష్టం కావాలి. మేము ఇస్తున్నాము లక్కీ గణేశ. శ్రీ కంచికామకోటి మహా పీఠాధిపతి ఆశీస్సులతో అదృష్టవినాయకుడిని రూపొందించబడినది. ఇంట్లో సంతోషం, మనశ్శాంతి, వ్యాపారంలో మంచి అభివృద్ధి, సంతాన భాగ్యం, కోరుకున్న జీవితం, నిజమగు కలలు, ఆకాశాన్ని కూడా అందుకోగలమనే నమ్మకం, విజయం మీద విజయం, తెలివి తేటలను ఒడ్డున చేర్చే అదృష్టం, ఇవన్నీ లక్కీ గణేశా మన చేతికందిన నిముషములలోనే...

ఈ లక్కీ వినాయకునికి విశేష పూజలు ఏమీ చెయ్యనవసరం లేదు. పూజ గదిలోగాని, గల్లా పెట్టెలోగాని, బీరువా, ఆఫీసులాంటి ప్రదేశాలలో భద్రంగా ఉంచుకుంటేనే చాలు. ప్రతి శుక్రవారం ఈ లక్కీ వినాయకునికి ధూపం చూపిస్తే మంచిది. ఈ విగ్రహం గాజుతో తయారు చేయబడినందువల్ల పగిలిపోయే సందర్భం కలదు. కాని భయపడనవసరం లేదు. అదీ మీ మంచికే. దిష్టి ఏమైనా ఉంటే అది తీరిపోతుంది.

With the immense blessings of Lord Ganessha which I bought in your shop one fine day has really turned a fortune in our family. When my mother got her share from her family and with faith in god. Any miracle can happen in one's life. Do continue this immense service to the socity. by which the entire world would benefit. Lucky Ganessha was a real lucky charm in my life. **S. Poornima**, 789, Phase - II, 24th Street, Sathuvachari, Vellore - 632 009. (Child Trust Hospital) sripoornima79@hotmail.com. 7th May 2001.

**LUCKY GANESSHA**

**No.10, 1st Floor, ALSA MALL, New No. 4 (Old No. 149), Montieth Road, Egmore, Chennai – 600 008. Tel : 044 - 8554247, 7145176. E-mail : luckyganesshas@yahoo.com**

**All money order / drafts should be in favour of "LUCKY GANESSHA" Please mention your correct address with phone number.**

**We dont send by V.P.P. or Post. Only Through Courier.**

లక్కీ వినాయకుడి విగ్రహం ఖరీదు

| | లక్కీ గణేశ | | SPECIAL GOLD | |
|---|---|---|---|---|
| కొలత | చిన్నది (1.5") | మధ్యది (2") | చిన్నది | మధ్యది |
| తమిళనాడు మాత్రం | Rs.45 | Rs.75 | Rs.90 | Rs.120 |
| మిగతా రాష్ట్రాలు | Rs.60 | Rs.90 | Rs.90 | Rs.120 |
| వేరే దేశాలు | US $ 25.00 | For one piece in all the 2 sizes include 1 Gold Lucky Ganessha. | | |

**Cuddapah:**K. Rathiniah 57796; **Hyderabad:**Krishna 7051189;Pramila 3221630, Kumari 3022715, Sankaranarayanan 3735871, Usha 7764025, Vinod 7228551; **KarimNagar:**Baghavan Reddy 43606; **Kurnool(A.P):**G.V.K. Kullareddy 43847; Smt. P.S. Lakshmi 44037; K.Rajasekar 26304, M.Thangaraj 51575, 51675; **Mahabubnagar(A.P):**Venkatareddy 08542-45460; **Secunderabad:**Prasanna 7532512, S. Rajeswari 7502225; **Vijayawada:**Hema Suresh 538224, Narayani 537801, Suseela 562564; **Visakhapatnam:**Samrat 622550; **Tirupathi:** G. Suresh Kumar 08574 - 51250, **Mumbai:** 4133531; **Chennai:** 4342534; **Bangalore:** 3321922; **Mysore:** 411937; **Delhi:** 5035262; **Kolkata:** 4633160, 4110418 "మీరు లక్కీ గణేశ డిస్ట్రిబ్యూటర్లు పొందదలచిన సంప్రదించవలెను. మరియు తపాలా మూలంగా పంపబడదు.(కొరియర్ మాత్రమే). ****EARN PUNYA WITH PROFIT BE OUR AGENT, INVEST ONLY RS. 3000. (FOR STOCK). FOR YOUR LOCALITY.**

****SPECIAL KUBERA IN POP FIBRE @ Rs. 36/-. Designed By Santosh Sivaram.**

**(WE HAVE NO BRANCHES IN MADRAS)    VISIT US AT www.luckyganessha.com**

Advt